ఆంధ్రపత్రిక ★ సారస్వతానుబంధం

1952 సం॥ ఫిబ్రవరి 23-వ తేదీ, శనివారము

సానుభూతి

శ్రీ భాగవతుల నరసింహమూర్తి

రాత్రి సుమారు 10 గంటలు అయిఉం టుంది. బెజవాడ ప్లాటుఫారం మీద రైలుదిగాను. "ఏం! బాబు! ఎక్క డికి పోతారు అన్నాడో" రిక్షావాడు. నా మాటకు కొంచం ఆలోచిస్తూ వుం డగా మా ఆత్మారాముని ఆదినాదం "ఏదైనా మంచి హోటలుకు రా" అన్నాను. భోజనమైన తరువాత బస మాట ఆలోచించో వచ్చునని

"భోజనం హోటలుకా! కాఫీహోటలు కా?"

"భోజనం హోటలుకే"

"అయ్యబాబో! అయి అన్నీ "యీయే నో మూసేసినారె

"అయితే అన్నం దొరకదన్న మాటే" అన్నా

"ఆ మరిసిపోనాను బాబు! ఒక్క హోటలులో మాత్రం ఉంటాది. సమ యానికి బాగా యాదన్తు వొచ్చింది. ఎక్కండి బాబూ ఎక్కండి చవంలో తీసికెళతాను" అన్నాడు బుజ్జి గొక్కుంటూ

"సరే" రిక్షా ఎక్కాను వాడు యే కోకబురు చెబుతు అనేక సందులు తాటించాడు కాని హోటలు ఎంతికీ కనపడలేదు

"ఏంరా హోటలుకేనా తీసుకొని పోయేది"

"అవును బాబూ ఎంతో దూరం కాదు యీమలుపు మల్లగానే" అం టూ రిక్షావాళ్ళించి ఒకయింటి ముందు ఆపి దిగండిబాబూ" అన్నాడు

"ఏంటిరా! యిదేనా హోటలు" అన్నాను కొంచం హెచ్చుస్థాయిలో.

"అవును యీ యేల ఎప్పుడు యిక్కడే అన్నందొరకేది యిష్టముం టేదిగండి లేకుంటే సత్రానికి తీసి కెళతా! కమ్మగా తొంగోండి" అన్నా డు నిమ్మగ్గా

"సరే! యేదో యింతి యిక్కడ తిని సత్రానికిపోయి పడుకుందాం" రిక్షా యిక్కడే ఉంచు"

"అక్కర్లేదు బాబు యిక్కడేపడు కొక్కవచ్చు కూడా"

యింతలో మామాటలు విని ఆయిదు గురులు నిండిన అవ్వగారు ఒకామె లైటికి వచ్చి "ఎవరు నాయనా" అంటూ పరామర్శించింది.

"ఎవరో ఒకాయినా, వర్తకులంట. కలకత్తానుండి వచ్చేరు" అన్నాడు రిక్షావాడు.

"నైశ్యులా"

"కాదు బ్రాహ్మలం"

"రండినాయనా! లోపలికి రండి" అంది అవ్వగారు. ఆ మెనవెంట నేను, రిక్షావాడు లోపలకు వెళ్ళేం. రిక్షావాడు నా పెట్టి, బెడ్డింగు ఒక గదిలో పెట్టి బాడుగ యిచ్చి పంపండి బాబు అన్నాడు.

"కిటులో పర్సుతీస్తూ "ఎంతిరా" అన్నా.

"ఆఁ ఎంతికీ ఏముంది మా యింటికి మామూలే అరణాలు" అంది అవ్వ.

"సరే" అని అర్ధరూపాయి యిచ్చి వాణ్ణిపంపి గదిలోకి పోయి బెడ్డింగు విప్పి నాలుంగీ తీసికట్టుకొని, తువ్వా లు తీసుకున్నా.

"ఏం బాబూ పట్టణ కానియ్యమం టారా. కాళ్లుకడుక్కోండి. అదిగో అక్కడ వాకిట్లో నీళ్లున్నాయి" అంది ఆమె.

"భోజనానికి ఎంత తీసుకుంటారు" అన్నా కాళ్ళు కడుక్కుంటు.

"ఆఁ దానికేం యింకా రెండురోజు లుంటారుకదా. ఏకంగా మాసుకో వచ్చు" అంటూ ఆమె ఆ ప్రక్క గది లోకి వెళ్ళి "లే అమ్మా భానూ ఆయనకు పడ్డిద్దువు గాని అని ఎవరినో లేపింది.

"అబ్బా అక్కను లెమ్మందూ"

"నువైనా లేవమ్మా రత్నం అది ప్పుడూ యింతే" అంటూ మరో అమ్మాయిని లేపి, ఏదిటం పనా రా మీది గది తలుపుతీసి విద్యుదీపపు వాల్చింది. అంతలో పాతికేళ్ల అమ్మా యి వచ్చి పడ్డన ప్రారంభించింది.

"ఎందుకే నిన్నవు! నిన్నేందుక్కలు, దుంగలు ఎత్తమనలేదుగా. ఆ కాస్త పనియైన చెయ్యలేని దానివి మూడు పూటలా తిండికి మాత్రం హాజరు కావలవూ?"

"దుక్కలు, దుంగలు మొయ్యమన్నా మోస్తాను కాని నేను మాత్రం ఆపని చెయ్యలేనక్కా! అది అంతి సుళువైన పని అయినప్పుడు రోజులాగే నీవేల చెయ్యకూడదూ?"

"మాసేరా! దాని మాటలు ఇదిగో! విను! యీరోజు ఏదైనా సరే నువ్వు ఆపని చెయ్యక తీప్పదు." అని శాసించిందా కంఠం.

"అవును! భానూ! యీరోజునువ్వు ఆపని చేసితీరాలి. నేటికి మూడేళ్ళ నుండీ తిప్పించుకుంటున్నావు. కాని యింకలాభం లేదు. యింక తిప్పించుకుం దామని ప్రయత్నించడం కూడా నిష్ప్రయోజనం" అని బలపరిచింది అదే రెండో కంఠం.

"నేను చెయ్యకపోతే"

"చెయ్యకపోతే యీ రాత్రే ఇంటి నుండి పోవలసి ఉంటుంది.

"సంపగుకదా! అక్కా"

"చావుకంటె వేయిరెట్లు బాధాకరమైనది భానూ! ఆలోచించు. వయస్సు లో ఉన్న ఆడదానివి ఒక్కరివి వీధు లవెంట తిరిగితే దారిపోయే పదిమంది చేతుల్లోపడి అప్పుడుమాత్రం నిమానం దక్కుతుందా. ఆలోచించుభానూ. ఈ సంఘం! యీలోకం అప్పుడు నిన్ను యింతికంటే కులటగా చూస్తారు"

"వద్దుభానూ! వద్దు! నామాట విను. ముసలివాడు కానూ. పట్టుమని పాతికేళ్ల యినా ఉండవు. పైగా లక్షాధికారి"

"మాటలు విసేసరికి నాకంతా అర్థ మైంది. నాతిశ గిర్రున తిరిగిపోయింది. నావద్ద సుమారు పదివేల రూపాయలు ఉన్నాయి. నాకు భయము. ఆళ్ళిద్దరిను ఒక్కసారి కలిగాయి. వెంటనే వెళ్ళి యేమిటిపని అని అడిగేయా లనిపిం చింది. కాని మళ్ళీ యేమిటో యీ నాటకం తుదివరకూ చూద్దామని ధైర్యం చేసి ఊరుకున్నాను.

"మీరుయెన్ని చెప్పినా నేను వెళ్ళను" ఆ గంభీరవాక్కు...ఆ తరువాతి

"ఫళీ.....ఫళీ.....అనికిబ్బం... దగ్గరగా వేసి ఉన్న నాగది తలుపులు తెరచి మెలగా ప్రవేశించింది ఆమె. ఒక్కసారి మూసినకళ్లు విప్పి ప్రక్క మీదలేచి కూర్చున్నా. అనుకున్నంతా అయింది. ఒకచేత్తో తిమలపాకులపళ్లెం, ఒకచేత్తో మంచి నీళ్ళ చెంబు పట్టుకొని తలుపు కొంచం దగ్గరవేసి అక్కడేనిలుచుండి తిమలపాకులు వేసుకుంటూరా.

"ఆఁ అక్కడ ఎందుకే! యిటుకా నీవు యొదుకు వచ్చి పట్లు యిక్కడికి. "ఆఁ! యేముంది యీ తిమలపాకులిచ్చి యీనీళ్లు యిక్కడ పెట్టిపో దామని ఆఁ! యేదో యిక్కడఅధితుల్ని..... అంటూ అర్ధోక్తిలోనే ఆపి ఒక్కసారి నావైపు దీనంగా చూచింది. విషయం కొంత తెలియడంచేతను, మిగిలింది పూర్తిగా తెలుసుకుందామని "రా! భానూ రా! అలా చెడిరిపో యిచూస్తావేం. నీకేంభయం లేదు. అలా ఆ పెట్టె మీద కూర్చో" అన్నా మృదువుగా.

"కూర్చుంటాను! కాని నాపేరుమీ కెలా తెలిసింది" అంటూ తిలుపు గడి యవేసినా పెట్టెమీద కూర్చుంది.

"మీరు యింతకుముందు బయట మా ట్లాడుకుంటూన్న సంభాషణ అంతా విన్నాను. నీచరిత్ర కొంతివరకూ అర్థ మైంది. మిగిలింది నువ్వు పూర్తిగా చెప్పు భానూ"

"ఆఁ! చెప్పడానికేం! గాని, నా విషాదగాథ వినిపించి మీ మనస్సు కూడా నొప్పించమన్నారా!

"భయం లేదు! భానూ! నీలో భాగం నేనూ పంచుకోకూడదా?

"అబ్బా! యెంత కాలానికి! అమృతంలాంటి మాట విన్నాను. యీ దీనురాలి చరిత్రి వినగోరిన మీ చరిత్రను కొంత నాకు వినిపించరూ."

"అయ్యో! దానికేం! మాది స్వస్థలం విక్కపోలు. కాని మా తాత ముత్తాతలు అంతకుపూర్వంలో కడుపు జరక్క కలకత్తా చేరుకున్నారు. ఆ నాటినుండి మా వాళ్లు కలపవర్తకం చేస్తూవుండేవారు. యిప్పటికీ అదే. మా యింటిపేరు పన్నిధివారు. నా పేరు నారాయణమూర్తి. మా తాతగారి పంతొనంలో నేనే పెద్దవాణ్ణి. నా తరువాత ఒకతిమ్మడు, ఒకచెల్లి ఉన్నారు. ఇద్దరూ కలకత్తాలోనే చదువుకుంటూన్నారు. నేను బియ్యే ప్యాపయ్యేను. మాకు అనేకమంది గుమస్తాలు, ఏజంట్లు ఉన్నా ఒక్క సారి తిరిగివద్దామని అభిలాషచేత యీ సారి వ్యాపారం పనిమీద నేనే బయలుదేరాను" అన్నాను ఆ మె యీ నెలు తీస్తున్న తిమలపాకులు నములుతూ.

"అన్నీ చెప్పేరు కాని అసలు విషయం చెప్పేరుకారే! తిమకివి..." అని ఆపేని నిస్పృహ భావాన్ని సూచించే నవ్వుతో ముఖందిం చేసుకుంది.

ఆమె అడిగే ప్రశ్న అవగాహన కావడంపల్ల "యింకాలేదు" అన్నా.

"ఆ మాటతో ఆమె ఒక వేడి నిట్టూర్పు వదిలింది. దానితో ఆమె

(8-వ పేజీ చూడుడు)

గుజ్జనగూళ్లు

—చిత్రకథ—

ముంచాసన్ ప్రభువు

ముంచాసన్ ప్రభువు జర్మనీదేశం లో ఒక పెద్ద మోతుబరు జమీందారీవంశంలో పుట్టాడు. అందు చేతనే ఆయన్ను ముంచాసన్ ప్రభువు అని పిలిచేవాళ్ళు.

ముంచాసన్‌కు యుద్ధం చెయ్యటం అంటే సర్దా. 18వ శతాబ్దంలో టర్కీ వాళ్ళకీ రష్యావాళ్ళకీ చాలాకాలం యుద్ధం జరుగుతూవుండేది. ముంచా సన్ రష్యాసైన్యాల్లో చేరి టర్కీ వాళ్ళతో పోట్లాడుతూ వుండేవాడు.

రష్యాసైన్యాలలో వుండగా ఆయన అనేక యుద్ధరంగాలలో పోరాడి, అనేకదేశాలు తిరిగాడు. ఆయాదేశా లలో చిత్రవిచిత్రాలైన ఘనకార్యా లెన్నో చేశాడు. అనేకమంది ఘరానా పెద్దమనుషులస్నేహం సంపాదించాడు.

యూరపు ఖండంలో రష్యాకూ ప్రష్యాకూ మధ్య లిథువేనియా అనే అందమైన చిన్న దేశం ఒకటివుంది. ఆ దేశంలో ముంచాసన్ ప్రభువుకు ఒక స్నేహితుడున్నాడు. ఆయన బాగా డబ్బున్న పెద్దజమీందారు. తన అంతః పురంలో ఎప్పుడుబడితే అప్పుడు పెద్ద పెద్ద విందులూ విశ్రోదాలూ యేర్పాటు చేస్తూవుండేవాడు. వాటికి దేశంలో వుండే గొప్పవాళ్లంతా, ఆడవాళ్లూ మగవాళ్లూ, ఎంతోమంది హాజరవుతూ వుండేవాళ్లు. ముంచాసన్ ప్రభువు కూడా తరుచు ఆ స్నేహితునియింటికి వెళ్లి మకాంచేస్తూ వుండేవాడు.

ఒకసారి ఇలాగే ముంచాసన్ ఆయన భవనానికి వెళ్లాడు. ఇతను వెళ్లేసరికి ఆభవనంలో ఒక పెద్దవిందు జరుగుతోంది. ఆ విందు కు గొప్పగొప్ప ఆడవాళ్ళూ మగవాళ్ళూ ఎంతో మంది వచ్చారు.

ఆ భవనం వాకిట్లో మంచి అంద మైన గుర్రం ఒకతికట్టివేసి వుంది. కటి కపొగరుబోతు. అదియే కొంపప్రాంతా లనుంచో ఎడారి ప్రాంతాల నుంచో అప్పటికప్పుడు కొత్తగా పట్టుకొచ్చిన రకంగా వుందిగాని, పట్న వాసాల ముఖం చూచిన బాపతుగా లేదు. ఎం చేతివంటే, ఆ విందుకు వచ్చిన ఆడ వాళ్లు ధరించిన రంగురంగుల దుస్తులూ, విలువైన ఆభరణాలూ చూసి బెదిరి పోయి భీభత్సంగా పకిలించి చిందులు తొక్కుతోంది. అది మహా దెబ్బ పొగ రుబోతు కావటంచేత ఎవళ్లనీ అలా చేరనీయటంలా దేరనివ్వటం లేదు. అలా ఎవరేనా కాస్త ధైర్యంచేసి దగ్గిరికి వెడితే, భయంకరంగా పకిలించి మీదబడి కరిచెయ్యటానికి సిద్ధపడు తోంది. ఆగుర్రం హొయలూ, దాని తీపి చూసి, దానిమీద ఎక్కి స్వారీ చెయ్యాలనే ఉబలాటం ప్రతిఒక్క రికీ కలుగుతోంది. గాని, దగ్గరంగా వెళ్లటానికి దమ్ములు మాత్రం, యే ఒక్కరికీ లేవు. ఆడవాళ్ళూ మగవాళ్ళూ అంతా చుట్టూ నిల్చుని హడులు తున్నారు.

ఇంతలోనే ముంచాసన్ ప్రభువు అక్కడికి వచ్చాడు. పంగతంతా గ్రహిం చాడు. చిరునవ్వు నవ్వుకుంటూ నెమ్మ దిగా దగ్గిరికి వెళ్ళి, అమాంతం దాని వీపు మీద ఎగిరి కూర్చుని కళ్లాలు అంది పుచ్చుకున్నాడు. అంత పొడానికి యెవ్వరూ పూనుకుంటారనే అభిప్రా యంలో లేకపోవటం చేత, గుర్రం ఒక్కక్షణం దిగ్భ్రాంతిపడి నిలబడిపోయింది; మళ్లీ, మరుక్షణంలోనే స్ఫురణకు వచ్చి, కాలుగుకాళ్ళమీదా లేచి, తోకకుచ్చు యెదబట్టుకొని 'రయ్యి' మని పేరాంతీసింది. ముంచాసన్ దాన్ని అలా కాసేపు పరుగెత్తనిచ్చి, మళ్ళీ గిరుక్కున వెనక్కు కోటవైపు తిప్పాడు. గుర్రంవడిసెల విడిచిన రాయిలా రివ్వున వచ్చేస్తోంది. అలా సరాసరి కోటిగుమ్మంలో దాకా రానిచ్చి అంకాలలో తేజాయించి వున్న పాదాలు ఒక్కరుమాడింపు రుమాడించి గుర్రం రెండు చెవులమీదా గుభాల్న తిన్నాడు. ఆతాపుతో గుర్రం అమాం తము ఆకాశంలోకి లేచి, ఊచలులేని, ఒక పెద్ద కిటికీలోనుంచి విందు జరుగు తూన్న మేడమీది హాల్లోకి దూకే సింది. మేడమీది జనమంతా, గొల్లు మని గోలపెట్టారు. ప్రాణంకడ బట్టి పోయాయి.

'మరేం ఫరవాలేదు భయపడకండి' అన్నాడు ముంచాసన్ గుర్రం మీ ది నుంచి ఆమాటలు చెవులబడ్డ తరవాత వాళ్లకి కాస్తప్రాణాలు తేరుకున్నయ్.

ముంచాసన్ గుర్రాన్ని నెమ్మదిగా ముందుకు పోనిచ్చాడు. హాలుకు మధ్యగా, పలహారాలూ, టీ కప్పులూ పెట్టివున్న బల్లచుట్టూ అద్భుతచిత్రంగా కవాతు చెయించాడు. ఆపైని నెమ్మ దిగా వరండాలోకి నడిపించి, పర్క సుగుర్రాన్ని పరుగెత్తించినట్టు రకరకాల పోకడలతో వరండాచుట్టూ వలయాలు వలయాలుగా పరుగెత్తిం చాడు. ఉన్నట్టుండి అమాంతం ఒక్క పెట్టున మేడమీది వరండాలో నుంచి, క్రిందనున్న వీధిలోకి దూకించి రివ్వున స్వారీ వదిలి పెట్టాడు.

ముంచాసన్ ధైర్యసాహసాలకు అక్కడున్న వాళ్లంతా ఎంతో ఆశ్చర్య పోయారు. ముంచాసన్ స్నేహితుడు కూడా ఎంతో సంతోషించాడు. ఆ గుర్రాన్ని స్వారీచెయ్యగల వీరుడు ముంచాసన్ ఒక్కడేనని మెచ్చి, దాన్ని అతనికి బహుమతిగా ఇచ్చి వేశాడు.

ముంచాసన్ ఆ గుర్రాన్ని తీసుకుని తిరిగి తన సైన్యానికి చేరుకున్నాడు. రష్యాసర్వసేనాని, అతని సాహసానికి సంతోషించి, అతన్ని అశ్వికదళాల కన్నటికీ అధిపతిగా చేశాడు.

ఆ యుద్ధంలో టర్కీవాళు ఓడి పోయారు. ముంచాసన్ యుద్ధభూమి నుంచి గుర్రంమీద బయలుదేరి తన మకాముకు తిరిగి వచ్చేస్తున్నాడు. ఎండ తీవ్రంగా కాస్తోంది. గుర్రమూ తనూకూడా చాలా అలసిపోయాం.

మార్గమ్యాంలో అతనికి ఒకకోట కనుపించింది. ఆ కోటవేపు గుర్రాన్ని పోనిచ్చాడు. తీరా అతను కోట గుమ్మంలోకి వచ్చే సరికి, పైనున్న మిద్దెజమీదినుంచి ఒక పెద్ద అడకత్తెర తలుపుక్రింద దిగి కోట సింహద్వారం మూసుకు పోతున్నట్టు గమనించాడు. అయినా అతను లక్ష్యం చెయ్యలేదు. దర్వాజాలోనుంచి, రివ్వున గుర్రాన్ని లోపలికి దూకించాడు. అతను రాగానే అతని వెనువెనుకనే ఆడకత్తెర తలుపు దభాల్న పడ్డట్టు పెద్ద చప్పుడైంది. కాని అతను వెనక్కు తిరిగైనా చూడ కుండా ముందుకువళ్ళి పోయాడు.

గుర్రానికి చాలా దాహంగా వున్న దని గ్రహించి సరాసరి నీళ్ల గాబు దగ్గ రికి పోనిచ్చాడు. అది, ఆ కోటలో వుండే గుర్రాల కన్నిటికీ నీళ్లు పెట్ట డానికి నిర్మించిన పెద్ద బచ్చాండంమైన నీళ్ళకుండ. దాన్నిండాకుతికెలవరకూ నీళ్ళు నింపివున్నయ్. గుర్రం ఆ కుండ మీదపడి బిందెల తిరబడి నీళ్ళు పీల్చే స్తోంది. కుండు ఖాళీ అవుతోందిగాని, గుర్రానికిమాత్రం దాహం తీరుతున్న ట్టు కనుపించటంలేదు. ఈ రాక్షసి దాహమేమిటా అని ఆశ్చర్య పడు తున్నాడు. ఉన్నట్టుండి శత్రువు లెవ్వరైనా వస్తున్నారేమోనని అను మానం వేసి ఇలా ఒక్కసారి వెనక్కు పరకాయించి చూచాడు. ఆ విచిత్రం చూసి అతను తేల్లబోయాడు.

గుర్రం వదుము జీను వెనక భాగం తో బరాబరిగా సగానికి తెగిపోయి వుంది. వెనక అర్ధభాగం తోకా యేమయి పోయాయో అంతులేను గుర్రం కడుపులోనుంచి నీళ్ళు తూము గో నుంచి పొరుకొచ్చి నట్టు పొర్లుకొచ్చి ప్రవాహం గమకున్నయ్

ముంచాసన్, గుర్రం దిగివచ్చిన కాటవెంట నే వెనక్కుంటూ కోట సిం హద్వారం వరకు వెళ్ళాడు కోట తలు పులు మూసుకుని వున్నయ్ తలుపు సందుల్లో నుంచి బయటికి తొంగి చూచాడు గుర్రం పృష్ఠభాగం, తోక తో సహా గుమ్మంలో పడుంది ఇంకా ప్రాణంతో గిలగిలా కొట్టుకుంటోంది

ఇంతలోనే ముంచాసన్ సైనికులు కొందరు కోట ముందుకువచ్చారు ముంచాసన్‌వాళ్లని తలుపుల సందులోనుంచి ఎలిచి తలు పులు పగలగొట్టి వెయ్యమన్నాడు సైనికులు గొడ్డళ్ళతో తలుపు పేళ్లు వేసేశారు.

ముంచాసన్ వాళ్ళ చేతి గుర్రం మొండాన్ని లోపలికి మోయించు కొచ్చాడు. ఆ సైనికులలో గుర్రాల వైద్యం తెలిసినతను ఒకడున్నాడు. అతను యీ మొండాన్ని తిరిగి గుర్రం నడుముకు తాకించి, ఏదో చెట్టుజిగురు తో అంటించాడు. అక్కడున్న పున్నాగమల్లె తీగలన్నీ తెంపుకొచ్చి వాటిని దబ్బనానికి గుచ్చి వాటితో నడుంచుట్టూ దక్కగా పన్నేశాడు. గుర్రం బ్రతికి లక్షణంగా వుండటమే గాకుండా, ఆ పున్నాగమల్లె తీగలు కూడా ఎండిపోలేదు. అవి గూడా గుర్రం పన్నులోనే బ్రతికి చివ్వుళ్లు తొడిగినై. క్రమేపి తీగలు వేసి గుర్రం వీపుమీదికి ఎగబాకి, జీనుకుపైభాగం లో పొదరిల్లులా యేర్పడినై ముంచా సన్ గుర్రం జీనుమీద కూర్చుంటే ఆ పొదరిల్లు ఏనుగుమీద కట్టిన అంబారీ లాగు, దర్జాగావుండేది. ఎంతో మందు తెంపెలో స్వారీచేసినాసరే, అతనికి చల్లగా హాయిగావుండేది. ఆ పొద రింటి పూలగాలినతో మత్తెక్కి, ఒకో క్కప్పుడు స్వారీచేస్తూ చేస్తూ పొద రింట్లో అలాగే నిద్రపోయే వాడు కూడా

ఈ కథనమిప్పుడు నమ్మమంటే నమ్మనుకోండి కాని ముంచాసన్ ఇల్లాంటి డబ్బీలన్నీ వాళ్ళ పూరివారిలో చెప్పేవాడు వాళ్లు నమ్మేవాళ్ళే లేకపోతే లో లోపల నవ్వుకునేవాళ్ళే మనలో మనపంగతి, ఇలాంటి డబ్బీలు చదిలే వాళ్లుయిప్పుడుమాత్రం ఎంతమందిలేరు ముంచాసన్ ప్రభువులు

(ఆలిండియా రేడియో సౌజన్యంతో)

కాశ్మీర్
అన్నిదగులకు ఔషధాలు మరి
గిరిజాపతి, రాజమండ్రి

FERGUSON
[24.H.P]TRACTOR
ఖరీదు రు. 7,300 లు
భారత వ్యవసాయదార్లు
పెర్గూసన్
ట్రాక్టర్లనే ఎందుకు ఎన్నుకుంటారు

అపూర్వమైన పెర్గూసన్ నిర్మాణ పద్ధతిలో, కనవడకుండ దాగియున్న ఆటంక ములవల్ల పనిముట్లకు దెబ్బతగులకుండ కాపాడే స్వయం సంరక్షణపు ఏర్పాటు ఇమిడియున్నది. అది ట్రాక్టరు మెత్తని నేలమీదను ఎత్తయిన కొండప్రదేశములలోను ఏ యితర మెషినరీ కంటె గూడ పనిచేయ గలుగునట్లు గోచరించును.

డీలర్లు:

కమాని యింజనీరింగ్ కార్పొరేషన్ లిమిటెడ్.,

సాకార్ మాన్షన్, 2, తోన్సువీధి, బ్రాడ్వే, మద్రాసు-1.

మెసర్సు అరుణ్ ఆటోమోబైల్సు, 103, అలెగ్జాండ్రారోడ్డు, సికింద్రాబాద్.
మెసర్సు వెబ్బుఫారం మెకానిజేషన్, 30, మహాత్మగాంధీరోడ్డు, బెంగుళూరు.
మెసర్సు స్టేన్సు మోటార్సు (ఎస్. ఐ.) లిమిటెడ్., కోయంబత్తూరు.
మెసర్సు ఫారం మెకానిజేషన్, న్యూ కర్జన్ పార్కు రోడ్డు, మైసూరు.

FERGUSON SYSTEM TRADE MARK

KAMANI ENG CORP. LTD
BALLARD ESTATE, BOMBAY, 1.

కాసబిన్
ప్రసిద్ధమైన దగ్గు మందు
ఇదిజలుబు, దగ్గు, ప్రారంభదశలోను ముదిరినను, రొమ్ము పడిశము, న్యూమోనియా, కక్కువాయిదగ్గు, వుబ్బసము తదితర శ్వాస సంబంధమైన జబ్బుల కన్నిటికి అమోఘ చికిత్స.
బెంగాల్ కెమికల్
కలకత్తా-బొంబాయి-కాన్పూర్.
ఏజంట్లు: ఎన్. దేశాయ్ గొండర్ అండ్ కో.,
41, బందరువీధి, మద్రాసు.

B.E.W.
లోకో టెండర్లు; స్టోరేజి టాంకులు 700 ల టన్నుల కెపాసిటీవరకు తయారు చేయువారు.
తాపడములో నిపుణులు.
ఇనుము, ఇత్తడి పోత పోయువారు మెర్చెన్ మరియు జనరల్ ఇంజనీర్లు.



బిన్నీస్ ఇంజినీరింగ్ వర్క్సు లిమిటెడ్.
స్ప్రింగ్ హార్వే రోడ్డు, మదరాసు
టెలిగ్రాం "BINEW" పోస్టు బాక్సు నెం. 1855 టెలిఫోన్ నెం. 3068/2558

శ్రమనయమైన కార్యసాధన

ది ఆంధ్రా ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్
హెడ్ ఆఫీసు: మచిలీపట్నం.

మద్రాసు బ్రాంచి.
ఆంధ్ర యిన్యూరెన్సు బిల్డింగ్సు.
తంబుచెట్టి వీధి, మద్రాసు 1.
అనంతపూర్ బ్రాంచి: ఎస్. సైకొన్సు, అనంతపురం

పేపర్ కటింగ్ మెషిన్

జపానీస్ తయారు పేపర్ కటింగ్ మెషిన్ సైజు 28" రు. 8,800/-. 80" సైజు రు. 4,100/- స్టాకు రెడీగా వున్నది. యు. పి. ఎస్. లిమిటెడ్, 42, బ్రాడ్వే, మద్రాసు-1

బహుమతి రు. 500
(గవర్నమెంటు రిజిష్టర్డు)

తెల్ల వెంట్రుకలను పోగొట్టును

రంగులనుచూచి మోసపోవద్దు. అది తాత్కాలికము. మా సువాసనగల "మజా మోహిని హెర్ ఆయిల్" అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిలో తయారై 60 సం॥ వయస్సువరకు వెంట్రుకలను నల్లగా వుంచును ఇదిగాక మెదడుకు చలవనిచ్చును. "ఉన్మాదము, తలనొప్పి" వగైరా జబ్బులు రానీయదు. "జ్ఞాపకశక్తి"ని కంటిచూపును వృద్ధిచేయును. కొద్దిగా నెరిసివుంటే ఒక సీసా రూ. 3-8-0, 3 సీసాలు రూ. 9-0-0 సగము నెరిసివుంటే, ఒకసీసా రు. 5-0-0 3 సీసాలు రూ. 12/- పూర్తిగా నెరిసి వుంటే ఒకసీసా 7/- 3 సీసాలు రూ. 18/- ఇది పనిచేయదని నిరూపించిన రూ. 500/-

INDRA LABORATORIES.
(18) P.o.RajDhanwar (H.Bagh)

శ్రీ రామకోటి సమాజమువారి

కాశీయాత్ర

ప్రయాణము 7-3-52

గంగానది పుష్కరముల సందర్భములో, ప్రత్యేకముగా రిజర్వుచేయబడిన కేరేజీలో సంపూర్ణ వుత్తర హిందూ దేశయాత్ర పెద్దల నాయకత్వమున యీ క్రింది తెలియపర్చినముఖ్య విశేషములు దర్శింపగలము.

హైదరాబాద్, పండరీపురం, పూనా, బొంబాయి, నాశిక్, కల్యాణి, సూరత్, అహ్మదాబాద్, వుజ్జయని, భూపాల్, బరోడా, జాన్సి, ఆగ్రా, మధుర, ఢిల్లీ, కురుక్షేత్రం, హరిద్వారం, ఋషీకేశము, కనిగల్లు, లక్నో, అయోధ్య, అలహాబాద్, ప్రయాగ, కాశీ, గయ, కలకత్తా, పూరీ జగన్నాధం, శింహ్వాచలం, విశాఖపట్నం, రాజమండ్రి, శాస్త్రయుక్తముగా కాశీలో 9 లున్నూ మిగతా క్షేత్రములు, పట్టణములు, ఆయా విశేషములును బట్టి కావలసిన రోజులు వుంటూ 52 రోజులుకు స్వస్థానములు చేరగలము.

రాజమండ్రినుండి 3-వ క్లాసు టిక్కెటు 2 పూటలు భోజనముతో సహా మనిషి 1-కి రు. 295/-లు టిక్కెట్లు 1-3-52 తేదీ వర్కు మాత్రమే యివ్వబడును. కొద్ది టిక్కట్లు మాత్రమే వున్నవి. కావున మనిషి 1-కి రు. 25/- పంపించి టిక్కట్లు రిజర్వు చేసుకొనగోర్తాము.

ఈ యాత్రకు శ్రీ శ్రీ కారుణ్యానందస్వాములువారు శ్రీ [illegible] ప్రముఖ్యం సుబ్బారాయుడుగార్లు అధిపత్యము వహించినారు.

వినిశెట్టి ఆదినారాయణరావు,
కార్యదర్శి,
శ్రీ రామకోటి సమాజం, రాజమండ్రి.

M·A·N
Ackerdiesel

4 చక్రముల డ్రయివుతో
చక్రముల ట్రాక్టరు

- గంటకు అర గాలను మాత్రమే ఖర్చు అవుతుంది.
- 4 చక్రాల డ్రయివువల్ల ఎక్కువ వేగము, ఎక్కువ లాగుడు శక్తి లభించును.
- మైలుకు టన్నుకు 10 కాసుల ఖర్చులతో 12 టన్నుల బరువు లాగు శక్తి కలది.
- మొదటి 600 పని గంటలలో ఉచితముగా సర్వీసు.
- గ్యారంటీ భాగములు పెడిపోయినచో ఉచితముగా క్రొత్తవి అమర్చబడును.
- విడి భాగములు స్టాకులో సిద్ధముగా దొరకును.

నేడు పెట్టుబడి పెట్టి
రేపు లాభము పొందండి

ఇండియాకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
గోకాల్ అండ్ హాఫ్‌మన్ లిమిటెడ్,
9, వాడీబోడ్డు, పోస్టు బాక్సు 1688.
ఫోర్టు, బొంబాయి - 1.
ఫోనులు: 31749. Grams: "AUSPICIOUS"

సాసుభూతి

(7-వ పేజీ తరువాయి)

మనస్సులో బాధయేదో కొంత తగ్గినట్లుగా కనిపించింది."

"మరి నీ కథ కానీ! భానూ.

"అవును. నాకథ ఈ రాత్రి మీతో చెప్పేతీరాలి. నాకథ వినగోరిన వారి వారిలో మొదటవారూ, ఆఖరివారూ కూడా మీరే. ఇంక నాపాప భూయిష్టమైనకథ చెప్పడంకూడా ఇదేఆఖరేమో. కాని ఒక్క సంగతి. నామీద మీకు సంపూర్ణమైన సానుభూతి ఉంటే ఈ నా కల్మష చరిత్రను ఎవరికీ, ఎప్పుడు చెప్పినా ఏ లోకంలో ఉన్నా నా ఆత్మకుశాంతిమాత్రం లేదని నమ్ండి" అంటూ నాదగ్గరగా వచ్చి పక్కమీద కూర్చొనిపోయింది.

"ఇక్క డొద్దు! భానూ! అలా ఆ పెట్టెమీద కూర్చోకూడదూ?

"మీ దగ్గరగా కూర్చుంటే మెల్లగా మాట్లాడుకోవచ్చును. ఈ మాటలుగాని మా వాళ్లు విన్నారా అంటే లేపటి నుండి ఈ ఇల్లు ఇదివరలటికంటే మహా నరకంగా మారిపోతుంది.

"సరే వినండి. నా పేరు భానుమతి. నాకు రత్నం అని ఒక అక్క ఉంది. ఆమె కూడా ఇక్కడే ఉందని మీకు తెలిసే ఉంటుంది. మా నాన్నగారు యేలూరులో కోమటి గుమస్తాగా పని చేసేవారు. మా నాన్నగార్కి మా అమ్మ రెండోపెళ్లి. వాళ్ళదాంపత్యంలో ఇరువురికీ సుమారుగా 40 సం॥ రాలైనా లేడావుంటుంది. మా అమ్మ తండ్రి మిక్కిలి పేదవాడు కావడంచేతి 500 రూ. హాయల ఆశించి మా అమ్మకు బలవంతాన పెళ్లిచేశారు. మేం ఇద్దరం పుట్టాం, మా తాతగార్కి ఇచ్చే 500 లు మా నాన్న ఒక బ్రాహ్మణ ముసలమ్మదగ్గిర అప్పు చేశాడు. ఆ ముసలమ్మకు ఒక పెంకుటిల్లు, పదవేలు రొక్కం ఆస్తి ఉండేది. ఆమెకు పిల్లలు లేరు. మా నాన్న వడ్డీమాత్రం యేలాగో ప్రతినెలా యిచ్చివేస్తూ ఉండేవాడు. అసలుమాత్రం తీర్చలేక ఆఖరికి చని పోయాడు. మా నాన్న చనిపోయేసరికి మా అమ్మకి సుమారు పాతికేళ్లకంటె ఎక్కువఉండివు. అప్పటికి మా అక్కకు సుమారు 8 యేళ్లది. నాకు 4 యేళ్లు ఉంటాయి. అప్పట్లో యేమీ అనకపోయినా క్రమేణా అప్పుగురించి మా అమ్మను బాధింపసాగింది ఆ ముసలిది. ఆమెకో ముప్పది సంవత్సరాతియుల తిమ్మడు ఉండేవాడు. వడుకోలంలో ఉండిడెంవల్లను, నిత్య బ్రాహ్మణార్థములవల్లనూ పుష్టిగా ఉన్నా, అందచందాల్లో అచ్చంగా ఆ వినాయకుడే. ఆ అక్కగారు, తన గారాబు తిమ్మడికి మా అక్కనిచ్చి పెళ్లిచేస్తే ఆ అయిదు వందలూ యీయవక్కరలేదని అంటూ ఉండేది. మరో గత్యంతరం లేని మా అమ్మ ఆ పని కొప్తా కానిచ్చింది. కాని మదించిన ఆబోతులా ఉన్నవాడికి, పట్టుమని పదేళ్లయి నా లేని మాఅక్క యేంపని కొస్తుంది. క్షమించండి మా రిగారూ! [illegible] నీ చ మైనవి. మా వంశం వాళ్ళన కరమైన మాటలుకూడా మీతో చెపుతున్నాను. మా నాన్నగారు ఉన్నప్పుడే మా అమ్మ నడతేమంచిది కాదే మో! ఆమె తమ్ముడు అంటే మూబావ! ఛీ! ఛీ! ఆ మాట అనడానికే హాస్యముగా ఉంది. మా అమ్మను అనుభవించేవాడు. మేమంతా కలిసే యుండేవారం. మా అక్క ఇంటిలో పనిపాటలు చేస్తూయుండేది. నేనుమాత్రం స్కూలుకుపోయి చదువుకొనేదాన్ని, నాచదువూ, నాస్నేహితులు తిప్ప నాకు మరి ఏమీ అక్కలేకపోయేది. తిమ్మడు కాని సంపాదన లేదు. ఇంట్లోచూస్తే అంతాతినేవాళ్ళే. అయినా ముసలిదిమూల్లలేదేమో అనుకొనేదాన్ని. మా అమ్మ బ్రతికుండగానే మాఅక్క అడ్డుతీరగానే, ఆమెను ఎలబెట్టి కాలేజీ అబ్బాయిల వద్దనుండి ఘనముగా డబ్బులాగేది. తత్కారణముగా వెలితియైన బొక్కసంపూర్తి అయ్యేది. అనాకారెమగడు అందులో అమ్మతో.....అందుచేత నేమో అక్కయ్యఅడ్డుచెప్పేదికాదు. నేను ఎల్లాగో కష్టపడి ఎనిమిదవ తరగతివరకూ చదువుకొన్నాను. నాకు వయస్సువస్తూంది. మాఅమ్మతో పోరుపెట్టి నా చదువుకి స్వస్తిచెప్పింది. రెండేళ్ళ క్రిందట మా అమ్మ చనిపోయింది. ఏడాదిక్రిందట ఏలూరులో సంభవించిన కలరారోగాల్లో మా వినాయకుడుకూడా అంతమయ్యేడు. అతను చనిపోయిన మరో నెలరోజుల కక్కడ యిల్లు అద్దెకిచ్చేసి, మా అక్కయ్య ఆడపడుచూ మా యిద్దరిని తీసుకొని ఈ ఊరు వచ్చేసింది.

మా అమ్మ చనిపోయిన మరునాటి నుండి కనకమ్మగారు మా అక్క దారినే నన్నుకూడా ప్రవేశపెట్టడానికి ప్రయత్నాలు సాగించింది. మెల్లగా తన తిమ్మడుని నాతో సరస పల్లాపాలకు పంపేది. అతిన్ని యెన్నిసార్లు చీవాట్లుపెట్టినా! నేనెక్కడ ఉంటే అక్కడికే హాజరయ్యేవాడు. ఒకొక్కప్పుడు ముఖాన్ని ఉమ్మేదాన్ని కూడా, కాని సిగ్గుంటేనా. ఎల్లాగో నోజాలు గడిపేదాన్ని. ఇంతలో ఆపీడ వదలింది.

ఇక్కడ ఈ హోటలు! ఛా! ఛా! యిది హోటలు అనడంకంటె హోటలనే పేరుతో నడుపుతూన్న Love lodge పెట్టి ఒక సంవత్సరం అయింది. యీ సంవత్సరంనుండీ నా బాగులకు అంతులేకుండాఉంది మూర్తిగారు.

"ఆమేమిటి! భానూ! ఇది హోటలు కాదూ!"

"హోటలే! అన్నమూ పెడతారు! దానితోపాటు అందమైన ఆడవాళ్ళను కూడా.....నడ్డు మూర్తిగారు ఆ నా హృదయంలో నిలిచిపోయింది. మాటలు నేరుచ్చరించలేను అంతులో ఆరుమాసాలనుండీ వచ్చిపోయే ప్రతీ మగవారిపద్ద నన్ను బలవంతం చెయ్యడం- నేను నిరాకరించి! వారుపెట్టే బాధలకు గురికావడం, తుదకు విసిగి మా అక్కయ్యవెళ్ళి వాళ్ళను సంతోషపరచి రావడం జరుగుతూంది.

"అసలు ఇది యిలాటి యిల్లని బయటివారికి తెలియడం ఎలాగా?"

"అది శిక్షావాళ్లతో ఏర్పాటు రెండి"

"ఆ అబ్బా! ఎంత మోసం"

"వినండి. అప్పుడే రెండురోజుల నుండీ వీరు మరీ కఠినముగా ప్రవర్తిస్తున్నారు. ఈరోజుకే మీరుంటే ముందుగా ఎవరో ఒక ఆయనవస్తే నన్ను ఎంతో బాధపెట్టేరు. కాని నా శరీరంలో ఆరోగ్యముగాలేదని మాట చెప్పి తప్పించుకున్నాను. అప్పుడు మా అక్కే వల్లింది. యీసారిమాత్రం నాకు తప్పింది కాదు."

"ఈమాటుకూడా నీవు యెందుకు నిరాకరించలేదు"

"నిరాకరించడమా! ఎంత యేడ్చినా వాగూ వదలేదు సరికదా! మీకు వినపడే ఉంటుంది, తిన్నా యీ గాఢాంధకారములో బయటికి తిరిమివేయబోయారు. అబలనూ! అసహాయనూ! యీ అర్ధరాత్రి సమయంలో యెక్కడికి పోగలనూ, యెక్కడికిపోయినా నేటి భారతి స్త్రీ జాతికి యింతికంటె గౌరవం యెక్కడిది. తమ తల్లి శరీరాన్నే ముక్కలుచేసిన యీ భారతీయులు, తమ సోదరీయుల రొమ్ములను గ్రుద్దడం తప్పుగా తలుస్తారాళ్ళు క్షమించండి. ఒట్లు తెలియని ఆవేశంలో యేమో అనేశాను.

"లేదు! భానూ! నువ్వు చెప్పింది యాథార్థమే."

"నా కడుసారి ప్రార్థన ఒక్కటి మాత్రం ఉంది. ఇదే తాము శ్రద్ధగా విని, జాగ్రత్తగా ఆలోచించి జబాబు చెప్పండి. మీరు నమ్మండి, నమ్మకపొండి, నేను యిదే మొదటిసారి ఒక పురుషునివద్ద యేకాంతముగా కూర్చొని మాట్లాడేదిమము. నేను అబాగ్రితిపుష్పాన్ని. ఒకానొక నిస్సహాయురాలైన స్త్రీమూర్తి మానవరక్షణకోసం మీక్షణభంగురమైన కాంక్షను త్యాగం చేసారాళ్ళ యీ భానుమతిలాంటి పరితప్త హృదయాలు లోకంలో శాశ్వతమైన శాంతిని పొందుతాయి. లేదా మీలోఉన్న పశువాంఛే రేకెత్తినవాడు నా శరీరాన్నైనా కాదు! నా జీవితి సర్వస్వము మీకోసం బలిచెయ్యగల శక్తి నాలోఉంది.

"లేదు! భానూ! లేదు! అంత పాపానికి ఒడికట్టుకో నే మూర్ఖుణ్ణి మాత్రం యింకా కాలేదు. యింద యీ పాతిక రూపాయిలు తీసుకో. యింక నన్ను వెళ్ళనీ" అంటూ లేవబోయేను.

ఆమె లేచినిలబడి కన్నీరు కారుస్తూ "వెళ్ళతారా! యేం! యీ రాత్రి మిగిలిన కొన్నిగంటలైనా యిక్కడ [illegible] యింకా కులటగానే భావిస్తున్నారా?"

"లేదూ! భానూ! కాని నేను దుర్బలుడ్ని. నా మాతృదేవి యాజ్ఞను దాట లేను. నిన్ను పతితనుమాత్రం చెయ్యలేను."

"యేమైనాసరే! యీరాత్రికి మీరు యిక్కడే ఉండాలి. పోనీండి. మీకు దూరంగా పడుకుంటాను. యీ కోర్కెనూ మాత్రం మన్నించండి." అంటూ అలాగే కొంచం దూరంలో పడుకొని నిద్రపోయింది.

మరునాడు ఉదయం నా బెడ్డింగు సర్దుకొని రిక్షావాడిని పిలిచి వాళ్లు బి నేలాగున స్టేషనుకు అన్నాను. అంతి వరకూ యెక్కడోఉన్న భానుమతి నాకూ కొంచం దూరంలో నిలబడి "నన్నూ మరిచిపోకండి. నేను ఎక్కడున్నా, యే లోకంలోఉన్నా మీ దాన్నే." ఆ మాటలే చెవుల్లో యింకా వినిపిస్తూన్నాయి "దిగండి బాబూ! యిదే స్టేషనూ" అని రిక్షావాడు అనేవరకు.

"స్టేషనుకా! తీసుకొనివచ్చేవూ?"

"అవునూ. మీరిక్కడికే గా చెప్పింది."

"అవునూ! యిక్కడికే" అన్నానూ కాకపోయినా.....మదరాసు చేరి రెండురోజులు అయింది. కొందరి వర్తకులనూ కలుసుకున్నానూ. ఆరోజున యింటికి పోదలచుకున్నాను. మా సినదుప్పటి తీసి చాకంటి దుప్పటి వేసుకుందామని బెడ్డింగులో దుప్పటిలాగేను. ఆ దుప్పటితో సహా తిలగడా దానిక్రిందనుండి ఒక ఫోటో, ఒక ఉత్తరం క్రింద పడ్డాయి.

ఆశ్చర్యం! ఎప్పుడు! పెట్టిందో! యేమో! ఆ ఫోటో భానుమతిది. ఉత్తరం యేమిటోఅని తీసి చదివేను.

"నా ప్రియ మైన మూర్తిగార్కి! హృదయ పూర్వక నమస్కారములు. మా వాళ్ళు ఎన్నో సంవత్సరాలుగా నన్ను వ్యభిచరించమనడం, నేను నిరాకరించడం విషయం మీకు తెలిసియే యున్నాను. కాని ఆరోజుతో అంటే మీతో కలుసుకున్న రోజుతో ఒక నిశ్చయానికి వచ్చేను. నేనూ ఆ దినం కలుసుకున్న పురుషుడు, ఎట్టివాడైనా, ఏ కులస్తుడైనా, యేవస్త్రవాడైనా సరే, ఆత డొప్పకుంటే అతన్నే భర్తగా స్వీకరించి, మూవాళ్లు నిరాకరించినా అతనితో శాశ్వతముగా లేచిపోయి యెక్కడైనా సుఖిద్దామనుకున్నా...నా అదృష్టం కొద్దీ పాటికులానికి చెందిన బ్రాహ్మణులైన మీరు సకలసన్మర్యాదులిగా నాకు సాహాయ్యం రించారు. తిలుపుతీయగానే ఒక్కచూపుతోనే మీ స్వరూపం నా హృదయంలో నిలిచిపోయింది. అది తుడిచివెయ్యడానికి నాకుసాధ్యం కాదు. వెంట నే నన్ను వివాహంచేసుకోమని చెబుతేమనుకున్నాను. కాని నాప్రయత్నం నిష్ప్రయోజనమని నా అంతర్వాణి చెప్పింది. కారణం మా సాంప్రదాయం. నేను కులటను గాకపోయినా, కులటవంశానికి చెందిన నన్ను మీరు కులపతిగా పరిగ్రహించడం యీజన్మలో జరుగదనియు, ఒకవేళ అట్లుజరిగినా యీ సంఘం వేయి నాలుకలతో ఘోషించి మిమ్ములనూ అనేక బాధలకు గురిచెయ్యక మానదనియు, ఆప్రయత్నం విరమించుకొని శాశ్వతముగా నన్ను జ్ఞాపకముంచుకొనేలాగున యీనా ఫోటో మీ పెడ్డింగులో పెట్టి, యీ ఉత్తరం వ్రాసిపెట్టేను. మీరేమనుకున్నా మీరు బాహృదయాధిబాధులు. మీ ప్రేమతో నాకు నిమిత్తంలేదు. భారతస్త్రీ విధ్యుక్తధర్మాన్ని నేనూ చేస్తున్నాను. యేలోకంలో వున్నా, యే జన్మలోనైనా మిమ్ములనే భర్తగా చెయ్యమని చెయ్యిదేయుళ్ళకు మ్రొక్కుతున్నా-బహుశా యీక యీ జన్మలో కలియడం జరగదేమో; ఇదే నా తుది నమస్కారం. శలవు. ఇట్లు, మీచరణదాసి "భాను".

"బాబూ! రిక్షావచ్చింది" అని హోటలుకుర్రాడు చెప్పేవరకూ నా కంటిమీద స్పృహలేదు. సామాను రిక్షాలో పెట్టి కూర్చున్నాను. నాకు ఒక్కటే ఆలోచన. మాఅమ్మ భానుమతిని చేసుకోవడానికి ఒప్పుకుంటుందా అని "అబ్బా! భానూ; నా చేసిన ఆకీలపతి ఆత్మకు శాంతి యుండదు. ఆర్థికంగా యిబ్బందులనివారికి సమయంలో పరిష్కారమైన జవాబు చెప్పలేకపోతారు. కాని 27, 28 ల్లో గత లోపాలు సర్దుకొన అవకాశాలు కలుగుతవి. వ్యాపార స్వాస్థ్యలేమన్లూ, ప్రయాణం-శుభపుణ్యకార్యాలూ అనుకూలంగా జరుగుతవి. 29, 1 ల్లో పెట్టుబడులూ-పరిష్కారాలూ జరుపబడి 29 శుభవార్త.

కర్కాటకం (పునర్వసుకు, పుష్యమి ఆశ్లేష)

ఈ వారంలో 24, 29 1 ల్లో మాత్రం పరిస్థితులు యితర తేదీలకన్నా మేలుగా యుంటవి. పై తేదీల్లో ప్రయాణం జరుపడానికి కార్యాచరణంపై అధికారులనూ-గౌరవస్తులనూ కలవడానికీ ఉద్యోగ నౌకరీల్లో మార్పుల ప్రయత్నాలకూ మంచిది. 25, 26 ల్లో ప్రయత్నించి దేనినీ సక్రమంగా ముగించలేరు. 27, 28 ల్లో ఆరోగ్యభంగం ఆశాభంగం ఎక్కువ. స్వాస్థ్యలేమన్-పందెములూ మొదలగు సాహసకార్యాలు వదలండి. పెట్టుబడులూ, పరిష్కారాలూ పైవారంలో.

సింహం (మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదం)

ఈ వారంలో మీ వృత్తి ఉద్యమ పరిస్థితులు గత వారంలోకన్నా మేలుగాయుంటవి. ఆరోగ్యాభివృద్ధి కలుగుతుంది. శుభ పుణ్యకార్యాలు నిర్విఘ్నంగా జరుపకలుగుతారు. 24 ఆ ప్రుఅనుకలుగుతారు. విందు వినోదాల్లో పాల్గొంటారు. 25, 26 ల్లో ఇరుగుపొరుగును గమనించి మాట్లాడడం అవసరం. వ్యాపార పరిష్కారాల్లో పేచీలు కలుగుతవి. 27, 28 ల్లో వ్యాపార స్వాస్థ్యలేమన్లూ పెట్టుబడులూ లాభించకలవు. ప్రయత్నించి సాధించలేని దేమీయుండదు. 29, 1 కార్యవిఘ్నం ప్రయాస.

ధనుస్సు (మూల పూర్వాషాఢ ఉత్తరాషాఢ 1 వ పాదం)

ఈ వారంలో ముఖ్య గ్రహబలం ఎటూకదలనివ్వదు. లేదా పట్టుదలతో ఏదిజరిపినా ఫలితంయుండదు. 25, 26 ల్లో మాత్రం ప్రయత్నాలుసుఖంగా యుంటవి. పరిష్కారాలూ వ్రాతలూ పెట్టుబడులూ జరుపవచ్చు. 27, 28 ల్లో క్రమపడడమే కాని ఫలితం యుండదు. 29, 1 ల్లో ఆరోగ్యం తగ్గుతుంది. సంఘకార్యాలు విశ్రాంతినివ్వవు. జ్వరములూ శరీరంలో నొప్పులతో బిడ్డలు బాధపడతారు. స్వాస్థ్యలేమన్ భారీ వ్యాపారాలూ మానుకోండి. 26 శుభవార్త.

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4 పాదాలు శ్రవణం ధనిష్ఠ 1, 2, పాదాలు)

ఈ వారంలో మీ వృత్తి యుద్యమ పరిస్థితులు గత వారంలోకన్నా మేలుగాయుంటవి. ఆరోగ్యాభివృద్ధి కలుగుతుంది. శుభ పుణ్యకార్యాలు నిర్విఘ్నంగా జరుపకలుగుతారు. 24 ఆ ప్రుఅనుకలుగుతారు. విందు వినోదాల్లో పాల్గొంటారు. 25, 26 ల్లో ఇరుగుపొరుగును గమనించి మాట్లాడడం అవసరం. వ్యాపార పరిష్కారాల్లో పేచీలు కలుగుతవి. 27, 28 ల్లో వ్యాపార స్వాస్థ్యలేమన్లూ పెట్టుబడులూ లాభించకలవు. ప్రయత్నించి సాధించలేని దేమీయుండదు. 29, 1 కార్యవిఘ్నం ప్రయాస.

కుంభం (ధనిష్ఠ 3, 4 శతభిషం, పూర్వాభాద్ర 1 పాదాలు)

ఈ వారంలో రవి రాగమం మీకూ మీ భార్యాబిడ్డలకూ క్షేమారోగ్యభరాన్ని కూర్చుతుంది. తినుకాంతి జరుపుకోవడం అవసరం. విషయానికి సంబంధించి 24 ఆరోగ్యభంగం అవసరవ్యయం 25, 26 ల్లో మిత్రులను కలుస్తారు. కాని వారివల్ల కొంత అసంతృప్తి కలుగుతుంది. ఓర్పు అవసరం 27, 28 ల్లో కుటుంబంలో, ఆర్థికంగా, చిక్కులు కలుగుతవి. కాని 29, 1 ల్లో బంధుసహాయం కలిగినందువల్ల సర్దుకొన కలుగుతారు. 1 శుభవార్త.

మీనం (పూర్వాభాద్ర 4 వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

మీరు ముఖ్యపరిష్కారాలూ సూక్ష్మయత్నం పై వారానికి మార్చుకొని ఈ వారంలో విశ్రాంతిపొందవలసిన అవసరం, ఆర్థికస్థితి గతవారంలోలాగే యుంటుంది. 25, 26, 29, 1 ల్లో ఏ పొరపాట్లవల్ల ద్రవ్యనష్టం మనోక్షోభం కలిగే సూచనలున్నవి. ఇతరులప్రశ్నలకు జవాబులయిచ్చే ప్రయత్నమే వద్దు. 27, 28 ల్లో శ్రమా కష్టములకు లోనైన మిత్రులను కలుస్తారు. ప్రయాణం శ్రమమీద జరుగుతుంది 27 శుభవార్త.

ఎఱుకలు

శ్రీ రావినూతల అంజనేయులు

ఫిబ్రవరి 24 వ తేదీ మొదలు మార్చి 1 వ తేదీ వరకు

గ్రహస్థితి

రవి రాహు బుధులు (కుంభం) కుజుడు (తుల) గురువు (మీనం) శుక్రుడు (మకరం) శని (కన్య) చంద్రుడు (మకరం, కుంభ, మీన, మేషాల్లో.)

రాశ్యంతర గ్రహయోగములు

25 కుజశని (ద్విద్వాదశం) 26 బుధ హెర్షల్ (కోణం) 28 శుక్ర రవి (ద్విద్వాదశం) బుధశని (షడష్టకం) బుధకుజ (కోణం) 29 బుధగురు (ద్విద్వాదశం) శుక్ర హెర్షల్ (షడష్టకం) రవి హెర్షల్ (కోణం.)

మార్కెట్టు మార్పులు

26 సూర్యగ్రహణం వెండి బంగారు మార్కెట్టులలో మందీ నే సూచిస్తుంది. కాని యితర గ్రహస్థితులు అతిగా పడనివ్వవు. వారాంతంలో పుగాకొద్దిగా పెరగవచ్చు. తాతా ఇనుములూ యంత్రములూ నూలూ ఉన్ని నేతవస్తువులూ నిలకడగా యుంటవి.

సూర్యగ్రహణ

మాఘ బహుళ 30 లు సోమవారం (25-2-52) పగలు మూడుమర్యామున రాహుగ్రస్త సూర్యగ్రహణము. వాయువ్య దిశయందు స్వర్భతిగిలి ఈశాన్యమున వదులును. గ్రహణం వీసములు (4/16) - పట్టుకాలము 8 గం॥ 32 ని॥ లు. మధ్యకాలము 4 గం॥ 24 ని॥ లు. విడులుకాలము. 5 గం॥ 11 ని॥ లు. ధనిష్ఠ, శతభిషం, పూర్వాభాద్ర, అర్ధాగ్-స్వాతి నక్షత్రములకు తిసుశాంతి జరుపుకొనవలెను.

మీలగ్న (రాశి) ఫలాలు

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1-వపాదం)

ఈ వారంలో ముఖ్య గ్రహబలం గత వారంలోకన్నా అనుకూలంగా యుంటుంది. చక్కగా ఆలోచించి వృత్తి ఉద్యమాలూ-శుభ కార్యాలూ జరుప కలుగుతారు. ఆరోగ్యంకూడ మేలుగా యుంటుంది. 24 చిన్న ప్రయాణం-బంధువులతో శుభ కార్యపు ముచ్చటింపులూ-జరుగుతవి. 25, 26 ల్లో యత్న కార్యాలు జయప్రదంగా ముగించ కలుగుతారు. ముఖ్య పరిష్కారలకూ - పెట్టుబడులకూ మంచి అవకాశములు కలుగుతవి. 27, 28 ల్లో శ్రమ అధికం. ఫలం స్వల్పం. ఆప్తుల తృప్తికై ఖర్చులు ఎక్కువగా చేస్తారు. 29, 1 ల్లో ఆప్తులను కలుస్తారు. డబ్బు చేతికి వస్తుంది శుభవార్త.

వృషభం (కృత్తిక 2,3,4 పాదాలు రోహిణి [illegible] పాదాలు)

ఈ వారంలో ఉష్ణాతిశయంవల్ల ఆరోగ్యం అనుకున్నంత తృప్తికరంగా యుండదు. కుటుంబ వ్యవహారాలకు కొన్ని ఆటంకాలు కలుగుతవి. కానీ వాటికి ఎక్కువ ప్రాముఖ్యం యివ్వవలసి యుండదు. ఆర్థిక సంఘ పరిస్థితులు గత వారంలోకన్నా మేలుగా యుంటవి. స్వాస్థ్యలేమన్ - పందెములూ - పేకాటలూ మొదలు సాహస కార్యాల్లో కొంత జాగ్రత్త కలవారు ఎక్కువ మేలు పొందే నూతనలున్నవి. ప్రయాణంవల్ల బడలిక కలుగుతుంది. ఉద్యోగ నౌకరీల్లో పై అధికారులతో స్వల్ప అభిప్రాయ భేదాలు కలుగుతవి. 24, 25, 26 ప్రయాణానికీ 27, 28 పరిష్కారాలకూ మంచిది.

మిథునం (మృగశిర 3, 4, ఆర్ద్ర పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో 26 సాయంత్రం వరకూ యే ప్రయత్నాన్నైనా ఒకటికి నాలుగు పర్యాయములు యోచించి జరుపడం యుత్తమం. సంఘ పరిస్థితులు తొందర కలిగించేవిగా యుంటవి. కుటుంబంలో ఆరోగ్యం సరిగా యుండదు. ఆర్థికంగా యిబ్బందులనివారికి సమయంలో పరిష్కారమైన జవాబు చెప్పలేకపోతారు. కాని 27, 28 ల్లో గత లోపాలు సర్దుకొన అవకాశాలు కలుగుతవి. వ్యాపార స్వాస్థ్యలేమన్లూ, ప్రయాణం-శుభపుణ్యకార్యాలూ అనుకూలంగా జరుగుతవి. 29, 1 ల్లో పెట్టుబడులూ-పరిష్కారాలూ జరుపబడి 29 శుభవార్త.

కర్కాటకం (పునర్వసుకు, పుష్యమి ఆశ్లేష)

ఈ వారంలో 24, 29 1 ల్లో మాత్రం పరిస్థితులు యితర తేదీలకన్నా మేలుగా యుంటవి. పై తేదీల్లో ప్రయాణం జరుపడానికి కార్యాచరణంపై అధికారులనూ-గౌరవస్తులనూ కలవడానికీ ఉద్యోగ నౌకరీల్లో మార్పుల ప్రయత్నాలకూ మంచిది. 25, 26 ల్లో ప్రయత్నించి దేనినీ సక్రమంగా ముగించలేరు. 27, 28 ల్లో ఆరోగ్యభంగం ఆశాభంగం ఎక్కువ. స్వాస్థ్యలేమన్-పందెములూ మొదలగు సాహసకార్యాలు వదలండి. పెట్టుబడులూ, పరిష్కారాలూ పైవారంలో.

సింహం (మఘ, పుబ్బ, ఉత్తర 1 వ పాదం)

ఈ వారంలో మీ వృత్తి ఉద్యమ పరిస్థితులు గత వారంలోకన్నా మేలుగాయుంటవి. ఆరోగ్యాభివృద్ధి కలుగుతుంది. శుభ పుణ్యకార్యాలు నిర్విఘ్నంగా జరుపకలుగుతారు. 24 ఆ ప్రుఅనుకలుగుతారు. విందు వినోదాల్లో పాల్గొంటారు. 25, 26 ల్లో ఇరుగుపొరుగును గమనించి మాట్లాడడం అవసరం. వ్యాపార పరిష్కారాల్లో పేచీలు కలుగుతవి. 27, 28 ల్లో వ్యాపార స్వాస్థ్యలేమన్లూ పెట్టుబడులూ లాభించకలవు. ప్రయత్నించి సాధించలేని దేమీయుండదు. 29, 1 కార్యవిఘ్నం ప్రయాస.

కన్య (ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు)

ఈ వారంలో కేంద్రాలలో గ్రహబలం ఆటంకాలకు దారికలిగిస్తుంది. కుటుంబంలోకుజుడు పదా ఆర్థికతొందరలనూ, పొరపాట్లనూ కలిగిస్తాడు. వాగ్దానాలు నెరవేర్చలేక పోతారు. రాళ్ళూ, ముండ్లూ, అగ్ని మొదలగు బాధలుకూడా కలిగే సూచనలున్నవి. జాగ్రత్త అన్నిటికీమంచిది. 24 బద్ధకం ఎటూకదలనివ్వదు. 25, 26 ల్లో సంఘం లో పరిస్థితులు మనస్సుకుకొప్పి కలిగించేవిగా యుంటవి. 27, 28 ల్లో కొంత విశ్రాంతి అగపడుతుంది. కాని ముందడుగు వేయలేరు. 29, 1 పెట్టుబడులూ, పరిష్కారాలూ అనుకూలం.

తుల (చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో మీ రాశ్యధిపతి కేంద్రంలోయున్నాడు. 28, 29 ల్లో కొన్ని తొందరలు ఎదుర్కొనవలసి యుంటుంది. ఉద్యోగ నౌకరీల్లో శ్రద్ధ యుండదు. ఆరోగ్యం 1 నుండికొంత కుదుటపడుతుంది. [illegible] కోటుండదు. దూరదేశాల్లోయున్న ఆప్తులనుగురించి ఆందోళనలు కలుగుతవి. భూములూ, గృహములనుగురించి క్రయవిక్రయాలు జరిపే అవకాశాలు ఎక్కువగా యుంటవి. కాని జరగడం కష్టం. విద్యార్థులకు తృప్తికరంగా చదువుసాగదు. వారాంతంలో గౌరవస్తులను కలవడానికీ, శుభసంప్రదింపులకూ మంచిది. 1 శుభవార్త. ఆప్తసమాగమం.

వృశ్చికం (విశాఖ, 4 వ పాదం అనూరాధ జ్యేష్